COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : ఫిబ్రవరి 7, 2017.

# అధికార దుర్వినియోగానికి పరాకాష్ట

ఆదివారం విజయవాడలో జరిగిన ప్రధానోపాధ్యాయులు, డిఈవో, ఎంఈవోల సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాబోయే ఎన్నికల్లో తమ పార్టీకి ఎన్నికల్లో ఓట్లు వేయాలని కోరడాన్ని అధికార దుర్వినియోగానికి పరాకాష్టగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తోంది.

ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల సదస్సులో ఈ విధంగా ముఖ్యమంత్రి మాట్లాడడం తగదు. 2004లో ఎన్నికల్లో మీరంతా నాకు వ్యతిరేకంగా పనిచేసినందునే నేను ఓడిపోయానని, రాబోయే ఎన్నికల్లో మీరంతా తెలుగుదేశానికి ఓట్లు వేయాలని కోరడం, నగ్నంగా అధికార దుర్వినియోగం తప్ప మరొకటి కాదు.  మూడు రోజుల్లో ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని తెలుసుకొనే ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. మీ అందరికీ పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా పార్టీకి మద్దతివ్వాలని కోరడం ప్రభుత్వ వేదికల్ని రాజకీయ ప్రయోజనాలను ఉపయోగించుకోవడమే. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కడ ఎదురుదెబ్బ తగులుతుందోనని ఆందోళనతో ఈ వైపరీత్యానికి పాల్పడినట్లు వుంది. ఇప్పటికే ఒక మంత్రికి చెందిన విద్యా సంస్థల్ని ఉపయోగించి దొంగ ఓట్లు పెద్దఎత్తున చేర్పిస్తూ ఎన్నికల అక్రమాలకు పాల్పడుతున్న వార్తలు వచ్చాయి. దానికి తోడు ప్రభుత్వ వేదికల్ని వినియోగించే ప్రయత్నం ఇప్పుడు చేశారు. ఎన్నికల కమీషన్ ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ప్రజాతంత్ర వాదులు, విజ్ఞులు ఈ పోకడలను ఖండించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని కోరుతున్నాం.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి